తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

పేజీలు : 08 | శనివారం
31 ఆగస్ట్ 2024

Follow :

# ఈదులకుంటకు మోక్షం!

ఎంతోమందిది ఆశ.. మరెంతోమందిది ఆకాంక్ష... ఇంకెంతో మందిది ఆశయం! మొత్తంగా వెరసి ఈదులకుంటకు చెరబట్టిన కబ్జాల నుండి కబ్జా చర నుండి మోక్షం...!! ఓవైపు శేరిలింగంపల్లి... మరోవైపు కూకట్పల్లి నియోజకవర్గాల ప్రజల దాహార్తిని తీరుస్తూనే పంట పొలాలను సస్యశ్యామలం చేయడానికై చేపట్టిన నాటి భగీరథ ప్రయత్నమే ఈదులకుంట చెరువు ఆవిర్భావం..!!

- సిపిఎం నేత ఫిర్యాదుతో తనిఖీలకు తరలిరానున్న హైడ్రా...!?
- గతంలోనే పలుమార్లు వెలుగులోకి తెచ్చిన జనంసాక్షి
- తొలగింపులతో సంతరించుకోనున్న పూర్వవైభవం

ఒకప్పుడు స్వచ్ఛమైన తాగునీటికి... అన్నపూర్ణను తలపించేలా పొలాలన్నింటికీ సాగునీటికి నిలయాలైన శేరిలింగంపల్లి గొలుసుకట్టు చెరువులు తమ్మిడికుంట, ఈదులకుంట, సున్నం చెరువు, రంగనాథ చెరువులు నేడు అత్యంత దయనీయస్థితికి చేరుకొని ఓవైపు కబ్జాలు... మరోవైపు మురుగునీటి చేరికతో కుంచించుకుపోయి నేడు ముక్కుపుటాలదిరే మురికి కూపాలుగా తయారై చరిత్రను మసకబార్చుకుంటూ దీనంగా తయారయ్యాయి.


హైడ్రా కమిషనర్ గారూ.. కొంచెం కన్నేయండీ..!!
శేరిలింగంపల్లిలో తారుమారైన రాజావారి చేపల చెరువు కథ
- వామ్మో... నగరం నడిబొడ్డున 'వెయ్యి'కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు?
- రికార్డులు స్పష్టం చేస్తున్నా, ప్రత్యక్ష ఆనవాళ్లు కనిపిస్తున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఇంతకీ 'ఈదులకుంట'ని మింగింది ఎవరు..?

మెయిన్‌లో..

12 | JANAMSAKSHI DAILY | సోమవారం 26 ఆగస్టు 2024
హైడ్రా కమిషనర్ గారూ..!
ఓసారి కన్నేయండి!!
శేరిలింగంపల్లిలో తారుమారైన 'రాజావారి చేపల చెరువు

శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)

వ్యవసాయం లేనిదే మనిషి మనుగడ లేదన్న వాస్తవాన్ని సైతం విస్మరిస్తున్న కొంతమంది బడాబాబులు అసాంఘిక శక్తులను తలపిస్తూ గొలుసు కట్టు చెరువుల గొలుసులను తమకబంద హస్తాలలో బంధించి వాటి ఉసురు తీయడమే కాకుండా నేడు గొలుసు కట్టు చెరువులంటేనే ఎన్ కన్వెన్షన్, బడా రాజకీయ నేతల ఫామ్ హౌజ్ లు, ఎకరాలకు ఎకరాలు బౌండరీ చుట్టేయడంతో వారి జాగిర్దారుగామారి జంట నియోజకవర్గాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నా... కాపాడాల్సిన అధికారులే 'కంచె చేనును మేసిన చందం'గా పాలనాపరమైన లొసుగులను దళారులకు ఉప్పుగా అందించి నేడు తమ్మిడికుంటనుండి కూకట్పల్లి ఐడియల్ చెరువు వరకు చరిత్ర పుటల నుండి తొలగించడానికి చేయవలసినదంతా చేస్తుండడం గర్హనీయం. అయితే అన్యాయం ఎప్పటికైనా కొన్ని రోజులే వెలుగుతుందని... చివరకు ఎవరైనా తలుపు తట్టాల్సింది న్యాయం ఇంటి గడపదేనని అనేక సంఘటనలు రుజువు చేస్తున్న విషయం విధితమే. నగరంలో సంచలనంగా మారిన తమ్మిడికుంట ఎన్ కన్వెన్షన్ డిమాలేషన్ వేడి చల్లారకముందే శేరిలింగంపల్లి, కూకట్పల్లి జంట నియోజకవర్గాల ప్రజలకు హైడ్రా మరో తీపి కబురు అందియ్యనుందని తెలుస్తోంది. కేవలం రోజుల వ్యవధిలోనే ఈదులకుంటను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తమ కీలక అధికారులతో కలిసి సందర్శించబోతున్నారని... ఇప్పటికే గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలించి దానిని ఈదలకుంట చెరువుగా నిర్ధారించుకోవడం జరిగిందని... ఆ ప్రాంతాన్ని 2లో..



# ఈదులకుంటకు మోక్షం!

సందర్శించి అందులో ఎలాంటి అక్రమ నిర్మాణాలున్నా వాటిని తొలగించి త్వరలోనే ఈదులకుంటకు పూర్వవైభవాన్ని ఆపాదించబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ఆక్రమణల తొలగింపుకు కమిషనర్ రంగనాథ్ హామీ!?**

ఈ మధ్యకాలంలో భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అక్రమాలు... ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతూ ప్రతిరోజూ పెనుసంచలనాలను సృష్టిస్తున్న హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్) నగరం పరిధిలోని చెరువు శిఖం భూములలో ఇప్పటికే వెలసిన ఎన్నో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఎన్నో చెరువుల పూర్వ వైభవానికి, పునరుద్ధరణకు శ్రీకారం చుడుతున్న హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ ఓవైపు అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తుండగా... మరోవైపు అక్రమాలకు బలైన బాధితులు... సమాజ హితం కోరే ఆశావాదులపాలిట అసలు సిసలైన నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో అనునిత్యం హైడ్రా కార్యాలయానికి వందల కొలది ఫోన్ కాల్స్ వెళ్తున్నాయనేది కాదనలేని నిజం. అయితే ప్రతి అంశాన్ని ఓపికతో గమనిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ అక్రమాల నిర్ధారణకు న్యాయ సలహాలు, రెవెన్యూ చట్టాలను పరిగణలోకి తీసుకుంటూ పకడ్బందీగా ముందుకు సాగుతుండడంతో 'కమిషనర్ రంగనాథ్ ఒక్కసారి డిసైడ్ అయితే... వార్ వన్ సైడ్ అవుతుంది' అనే ధోరణికి నగర ప్రజలు చేరుకోవడం గమనార్హం. ఈ క్రమంలోనే గత సంవత్సర కాలంగా శేరిలింగంపల్లి పరిధిలోని చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల గురించి జనం సాక్షితో కలిసి శేరిలింగంపల్లి సిపిఎం నేత చల్లా శోభన్ పలుమార్లు వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. జనం సాక్షి కథనాలను స్ఫూర్తిగా తీసుకున్న శోభన్ పలుమార్లు తన అభిప్రాయాలను దినపత్రిక ప్రతినిధితో పంచుకోవడంతోపాటు తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి శేరిలింగంపల్లి అక్రమాలపై, చెరువుల దురాక్రమణ పై ప్రత్యేకించి ఈదులకుంట చెరువు ఆక్రమణలపై పలు ఆధారాలను, ఆగస్టు 21న జనంసాక్షి దినపత్రికలో 'శేరిలింగంపల్లి లో ప్రాణం పోసుకున్న రాజావారి చేపల చెరువు' అనే ప్రధాన శీర్షికతో ప్రచురితమైన వార్తా కథనాన్ని సైతం జోడించి ఫిర్యాదు చేయడంతో కమిషనర్ సైతం సానుకూలంగా స్పందించి తాను త్వరలోనే ఈదులకుంటను సందర్శించబోతున్నానని... తన వద్దనున్న సమాచారం మేరకు ఈదులకుంట ప్రభుత్వ చెరువుగా నిజనిర్ధారణ అయ్యిందని... తనిఖీల అనంతరం తగిన కార్యాచరణ ఉండబోతుందని హామీనిచ్చినట్లు చల్లా శోభన్ 'జనంసాక్షి'కి వివరించారు. శేరిలింగంపల్లి మండలం రెవెన్యూ పరిధిలోని మాదాపూర్ ఖానా మెంట్ గ్రామ సర్వే నెంబర్ 7లో 6 ఎకరాల 5 గుంటలు, సర్వే నెంబర్ 5 లో 1.34 ఎకరం విస్తీర్ణం, సర్వేనెంబర్ 8లో 1.02 ఎకరం విస్తీర్ణం ప్రైవేటు వ్యక్తి పేరుమీద నమోదయి ఉండగా, సర్వే నెంబరు 6లో 18 గుంటల భూమి సడక్ రామయ్య అనే వ్యక్తి పేరు పై తాత్కాలిక పట్టా రూపంలో నమోదయి ఉంది. ఈ మొత్తం భూమి కుంటపరిధిలోకే వస్తుందని రికార్డులు చెబుతున్నాయి. దీనికి తోడు గ్రామ రెవెన్యూ పటము కూడా సదరు నెంబర్లలో ఈదులకుంట చెరువు ఉన్నట్టుగా చూపిస్తుంది. స్పష్టమైన ఆధారాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా శేరిలింగంపల్లి పరిధి ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికంగా భారీ నీటి వనరుగా, ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే 9 ఎకరాల 5 గుంటల నీటి కుంట ఓవైపు కనుమరుగైపోతుండగా కోట్ల రూపాయల ప్రజల ఆస్తి అన్యాక్రాంతమయ్యే దుస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మాదాపూర్ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 5, 6, 7, 8 లో నెలకొని ఉన్న 9.5 ఎకరాల పరిధిలో ఈదులకుంట చెరువు భూమికి సంబంధించి పక్కా ఆధారాలు ఉన్నాయని, ఇది ఎఫ్టిఎల్ పరిధికాగా... బఫర్ జోన్ ప్రాంతాన్ని పరిగణలోకి తీసుకుంటే మరింత అదనపు భూమి లెక్కలు తేలే అవకాశం ఉందని చల్లా శోభన్ సహా కొందరు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. ఎంతోకొంతకాలంగా ఈదులకుంటను రాబందుల్లా చెరబట్టిన కొంతమంది బడాబాబులు సంబంధిత అధికారులను అనేక ప్రలోభాలకు గురి చేస్తూ తమ కబ్జా పర్వాన్ని యదేచ్ఛగా పూర్తి చేస్తున్నారని, అయితే వారు అనుకుంటున్నాట్టు ఈదలకుంట ఎప్పటికీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళబోదని చల్లా శోభన్ ధీమాను వ్యక్తంచేశారు. హైడ్రా ముందుకువచ్చి నిజాలు నిగ్గు తేలిస్తే... ఈదులకుంట జలసిరిని సంతరించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన 'జనంసాక్షి'కి వివరించారు.

# బెల్ట్ షాపులు, డ్రగ్స్, గంజాయి కట్టడికి చర్యలు తీసుకోవాలి

## ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి.. మేడ్చల్ జిల్లా ఐద్వా జనరల్ బాడీ సమావేశం



**కాప్రా, ఆగష్టు 30 (జనంసాక్షి) :** విచ్చలవిడిగా విస్తరించిన మద్యం బెల్ట్ షాపులు, డ్రగ్స్, గంజాయి వెంటనే అరికట్టాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఐద్వా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసిఐఎల్ లోని కమలానగర్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి హాజరై ప్రసంగిస్తూ.. బెల్ట్ షాపులు గుడి, బడులకు జనవాసాలకు దూరంగా ఉండాలని చెబుతూనే, మహిళలకు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, ప్రధానంగా బీరప్పగడ్డ, రామంతపూర్ లోని కేటీఆర్ కాలనీ, ప్రధాన వీధుల్లో రాత్రి పూట చూస్తే, రోడ్డు మొత్తం బ్లాక్ చేసిన పరిస్థితి కనిపిస్తుంది, అక్కడ అమ్మాయిలు, మహిళలు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ మాఫియా చివరకు చిన్నారులను కూడా వదలడం లేదన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను టార్గెట్ చేసుకుని రూ.కోట్ల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో సర్వేలు చేపట్టి, డ్రగ్స్ కట్టడికి తగ్గు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు గ్యారంటీలలో అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సులో ప్రయాణం కొన్ని ఇబ్బందులు పడ్డ, స్వాగతిస్తున్నామన్నారు. బస్సుల సంఖ్య పెంచాలి అన్ని, మేడ్చల్ జిల్లాలో మిగిలి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లును, అర్హులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు.

**రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..**

మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం వినోద సమావేశంలో మాట్లాడుతూ.. బస్తీలలో ఆరోగ్య కేంద్రాల అందజేస్తున్న వైద్య సేవలపై ఐద్వా బృందం సర్వే చేస్తే, డాక్టర్లు, నర్సులు ఫోర్త్ క్లాస్ వర్కర్స్, నామమాత్రంగా ఉన్నారు. ప్రభుత్వం నియామకాలు చేపట్టి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఐద్వ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 21,22,23 భద్రాద్రి కొత్తగూడెంలో జరుగుతున్నాయి. రాష్ట్ర కమిటీ సూచన మేరకు మేడ్చల్ జిల్లాలో ఏరియా, డివిజన్, మండల, జోన్ మహాసభలు నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకొని, మేడ్చల్ జిల్లా మహాసభలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సఫియా సుల్తానా, విజయ, మంగ, లక్ష్మీదేవి, పద్మ, శారద, నాగమణి, రాజ్యలక్ష్మి, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదంలో ఇందోల్ ఊర చెరువు కట్ట



**కోటపల్లి (జనంసాక్షి) :** కురుస్తున్న భారీ వర్షానికి కోటపల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామానికి ఆనుకుని ఉన్న ఊర చెరువు వర్షపు నీటితో నిండుకుండలా మారింది. ఈ చెరువు నిండడంతో గ్రామానికి ఎంతో ఆహ్లాద వాతావరణాన్ని ఇవ్వడం అనేది మంచిది. కానీ చెరువు కట్ట బీటలు వారడంతో గ్రామస్తులు భయాందోళనకు గురి అవుతున్నారు. గ్రామానికి కూత పెట్టు దూరంలో పురాతనమైన రామలింగేశ్వర స్వామి దేవాలయంకలదు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు చాలా మంది భక్తులు ప్రతినిత్యం వస్తుంటారు. వచ్చే భక్తులు గ్రామం మీదుగా ఊర చెరువు కట్ట పైనుండే వెళ్ళవలసి ఉంటుంది. ఊర చెరువు కట్ట ప్రస్తుతం వర్షపు నీటితో నిండుకుండలా మారే కట్ట పగిలేందుకు ప్రమాదపంచుల్లో పొంచి ఉంది. మరో భారీ వర్షం కురిస్తే కట్ట తెగిపోయి గ్రామంలోకి నీరు చేరి ప్రాణ ఆస్తి నష్టం కలిగే అవకాశం నిండుగా ఉంది. ఇది గమనించిన మాజీ సర్పంచ్ రాం చందర్, ఎంపిటిసి రాజులు ఊర చెరువు కట్ట మరమ్మత్తులు చేయాలంటూ శుక్రవారం కోటపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ విషయమై తాసిల్దార్ ప్రమాదానికి పొంచి ఉన్న ఊర చెరువు కట్ట విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు పోయి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఎస్సై మునీందర్‌కు వీడ్కోలు పలికిన పోలీసులు



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నుండి నార్సింగ్‌కు బదిలీపై వెళ్తున్న ఎస్సై మునీందర్‌ను శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శాలువాతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

## తాండూరు హిందూ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుగా రొంపల్లి సంతోష్ కుమార్



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి) :** తాండూరు హిందూ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు గా రొంపల్లి సంతోష్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టి తనకు ఉత్సవకమిటో అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకునేందుకు తమవతు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్తూ వినాయక ఉత్సవాలను పండుగ వాతావరణం లో జరుపుకుంటామని తెలిపారు. ఎందుకు రాను ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రుణమాఫీ అయిన రైతులకు బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**మర్పల్లి, ఆగస్టు30(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మొదటి విడతలో లక్షలోపు రుణాలు, రెండో విడతలో 1,50,000 లోపు రుణాలు, మూడో విడతలో 2 లక్షల లోపు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసింది. రుణమాఫీ అయిన రైతులు మాఫీ అయిన సొమ్మును తీసుకోవడానికి మండలంలో ఉన్న అన్ని బ్యాంకుల్లో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా నగదు లేకపోవడంతో నగదు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ అయిన రైతులకు బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి సరిపడా డబ్బులను ఉంచుకోవాలని రైతులు బ్యాంక్ అధికారులకు కోరుతున్నారు. రుణమాఫీ కానీ రైతులు మాత్రం అయోమయం పడుతున్నారు. రెండు లక్షల లోపు ఉన్న రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి దరఖాస్తులు



చేసుకుంటున్నారు. కానీ రెండు లక్షల పై ఉన్న రుణాల సంగతి ఏంటని వారు వ్యవసాయ అధికారులకు అడుగుతున్న వారి నుండి ఎలాంటి సమాధానం రావడం లేదు. ప్రభుత్వం నుండి మాకు ఏదైనా గైడ్లైన్స్ వస్తే గాని మేము ఏమీ చెప్పలేమని వారు తెగేసి చెబుతున్నారు.

## మల్లాపూర్ డివిజన్‌లో వివిధ పనులకు శంకుస్థాపన

**నాచారం, (జనంసాక్షి) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం పైన రెండవ అంతస్థుకు 33 లక్షల రూపాయలతో , దుర్గనగర్ కాలనీలో 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్



ఇంజినీరింగ్ అధికారులు డి.ఈ రూపా, ఏ.ఈ శ్రవంతి, స్థానిక నాయకులు పొన్నాల మహేందర్, లలిత, రాజు, మూర్తి , యాక స్వామి, మల్లేష్, నయీం, అఫ్జల్, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి

- **అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం**

**వికారాబాద్, అగస్టు 30(జనంసాక్షి):**ఆగస్టు 28న వికారాబాద్ లోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని అన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరోపించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన



బోధన జరగదని అన్నారు. తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో కూడా నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయన్నారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరి మీద వుండాలి

- **టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఎల్బీనగర్, ఆగస్టు30(జనంసాక్షి):**కొత్త పేట కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఓం శ్రీ మాత్రే నమః మహిళ సంఘం అధ్యక్షురాలు లెంకల పల్లి మంజుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మణి ద్వీప వర్ణన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతరాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీ స్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.సమూహక ఓం శ్రీమాత్రే నమః మహిళా సంఘం పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ముసు ముందు



కొనసాగించాలని ఆయన సూచించారు. సామూహికంగా మణిద్వీప వర్ణన పూజ మరియు 108 డజన్ల గాజు లతో చీరలలో అష్టోత్తరాలు జరిపిస్తు న్నాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షు రాలు లెంకలపల్లి మంజుల రాజు, తదిత ేరులు పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణీ చేస్తున్న చేవెల్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్,30(జనంసాక్షి):**స్వయం సహాయక సంఘాలతో మహిళా సాధికారత సాధ్యమని. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వ్యాపార రంగంలో ముందుకు రావాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం సమాఖ్య మండల అధ్యక్షురాలు అశ్విని అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య చేతుల మీదుగా 289 మహిళ సంఘాలకు రూ.29 కోట్ల 80 లక్షల 10 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తరువాత మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన పొంది చైతన్యవంతులుగా ఎదుగుతున్నారని చెప్పారు. బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వాలంటే ఇతరుల కంటే మహిళా సంఘాలకు నమ్మకంతో రుణాలను ఇస్తుందని అన్నారు. రుణాలు తీసుకున్న మహిళా సంఘాలు రుణాలను వడ్డీతో సహా సక్రమంగా చెల్లిలస్తున్నారనే నమ్మకంతో బ్యాంకులు రునాలు ఇస్తుందని తెలిపారు. మహిళా సంఘాలలో లేని మహిళలను కూడ సంఘాలలో సభ్యులుగా చేర్చుకుని తోటి మహిళలను కూడ ఆర్థికంగా ఎదుగే విదంగా సహకరించాలని సూచించారు. మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని చెప్పారు. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టడానికి అవకాశం కల్పించిందని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను ఇంటి అవసరలకు ఉపయోగించుకోకుండ పిల్లల ఉన్నత చదువులకు గాని, వ్యాపారాల కోసం పెట్టుబడులుగా పెట్టుకుని ఆర్థికంగా బలోపేతం చెందాలని సూచించారు. మహిళా సమాఖ్య ఏడాది పాటు ఆదాయం రూ.6.50 లక్షలు కాగా, సమాఖ్య ఏర్పడిన నుంచి ఇప్పటి వరకు రూ.50 లక్షల 68 వేలు లాభాలు పొందడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ముసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఏపీఎం రవీందర్, మండల సమాఖ్య కార్యదర్శి శ్రీనాకుమారి, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు మధుసుదన్ రెడ్డి, షాబాద్ దర్శన్, టి మాణెయ్య, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట నూతన సీఐగా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**మోమిన్‌పేట, ఆగస్టు30( జనంసాక్షి):** మోమిన్ పేట్ సర్కిల్ సీఐ ఆంజనేయులు ట్రాన్స్ పర్ నూతన సీఐగా నవీన్ కుమార్ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాదకు పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు మోమిన్ పేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ మాట్లాడుతూ మోమిన్ పేట సర్కిల్ పరిధిలోని మర్పల్లి



కోటిపల్లి నవాబుపేట మోమిన్ పేట పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించి సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పారిశ్రామన్నారు పోలీసులు ప్రజలకు సేవలు అందించే విధంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి జగన్ తీసుకుంటున్నారు.

# వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

- **మేయర్ గద్వాల విజయలక్ష్మి**



**అల్వాల్, ఆగష్టు30 (జనంసాక్షి):**వినాయక చవితి నిమజ్జనాన్ని సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని హైదారాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. అల్వాల్ కొత్త చెరువును శుక్రవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు వద్ద ఉన్న మైదానంలో వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఏర్పాట్లపై పరిశిలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి వచ్చేసరికి నిమజ్జనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ వినాయక చవితి నిమజ్జనం సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన వినాయక ఉత్సవాల సమీక్ష సమావేశంలో నిమజ్జనానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, రహదారుల నిర్మాణం, భద్రతా అంశాలపై చర్చించినట్లు తెలిపారు

# నూతన వినియోగ దారుల సేవకేంద్రం ప్రారంభం

**దోమ ఆగష్టు 30(జనంసాక్షి):**దోమ మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం కామన్ సర్వీస్ సెంటర్ ను బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ మా సెంటర్ లో ఆన్లైన్ కు సంభందించిన అన్ని దరఖాస్తులు, రెవిన్యూ పరమైన దరఖాస్తులు, మనీ ట్రాన్స్ఫర్ తదితర సేవలు అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెదాలు కిష్టారెడ్డి కృష్ణయ్య గోపాల్ ఆంజనేయులు సంతోష్ రెడ్డి



రాగవేందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి యాదవరెడ్డి మలేష్ మాధవ రెడ్డి మల్ రెడ్డిసైదులు వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

◆ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ డా.సయ్యద్ ఆదిల్ అహ్మద్



మోమిన్‌పేట,ఆగస్టు30(జనంసాక్షి):ఉపాధ్యాయ వృత్తి ఇంకో గొప్పదనం గురువులను మించిన దైవం లేదని ఆదిల్ గ్రూప్ చైర్మన్ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ అఖిల్ అహ్మద్ పేర్కొన్నారు శుక్రవారం మన్నెగూడ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన్నెగూడ మాజీ ఎంపీటీసీ డా.సయ్యద్ ఆదిల్ అహ్మద్ హాజరై మాటాడుతూ మన్నెగూడ ప్రాథమిక పాఠశా లలో ఉపాధ్యాయురాలు ప్రసన్న పాఠశాల అభివృద్ధి కోసం అలాగే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం జరిగిందని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని మన్నెగూడ మాజీ ఎంపీటీసీ డా.సయ్యద్ ఆదిల్ అహ్మద్ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయు లు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు విద్యా కమిటీ చైర్మన్లు వార్డ్ సభ్యులు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన కొలుకుల జైహింద్



కుత్బుల్లాపూర్,ఆగస్టు30(జనంసాక్షి):జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని పోచాల బస్తీలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన హెల్త్ క్యాంపును బిఆర్ ఎస్ యువజన నాయకుల కొలుకుల జైహింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు నిర్వహించిన పరీక్షల్లో ఓ వ్యక్తికి డెంగ్యూ వ్యాధి సోకినట్లు గుర్తించారు. అనంతరం జైహింద్ మాట్లాడుతూ వర్షాకాల సమయంలో పలు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా దోమల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.తమ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, సిస్టర్ లలిత, ఆశా వర్కర్లు కళ్యాణి, మౌనిక ,శ్రీలత, గాయత్రి, రత్నమ్మ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ దత్తు



శంషాబాద్,ఆగస్టు30(జనంసాక్షి): శంషాబాద్ మండల తహసీల్దార్ గా రవీందర్ దత్తు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నయబ్ తాసిల్దార్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంజీవతో కలిసి మండల కార్యాలయ సిబ్బందినూ తన ఎమ్మార్వోకు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



కేశంపేట,ఆగస్టు30(జనంసాక్షి): మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన యామ గురు చరణం కు మంజూరైన 51 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , సీఎం రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాకలి శ్రీధర్, నాయకులు రంగు శంకర్, మామిడి అంజయ్య గౌడ్, కల్లు సాయిలు, మల్లేష్, పుట్నాల రాజు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




మర్పల్లి, ఆగస్టు30(జనంసాక్షి): మర్పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ సన్నాహక సమావేశాన్ని కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని అత్యధిక రాజకీయ పార్టీ సభ్యత్వం కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమే నని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 3 న కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. మర్పల్లి మండలంలో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పార్టీ రామేశ్వర్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ఇన్చార్జి వివేకనంద రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కార్యదర్శి మహేశ్వరి, ఎర్రోళ్ల లక్ష్మణ్, రాజేష్, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్, సుభాష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్, శ్రీశైలం గౌడ్, రాము, శ్రీకాంత్, అమర్నాథ్, యాదవ్ రెడ్డి, పాశం అంజన్న, మాణిక్యం, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో పర్యటించిన మేయర్ విజయలక్ష్మి

◆గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలించిన మేయర్



కుత్బుల్లాపూర్ ఆగస్టు30(జనంసాక్షి): హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి శుక్రవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా చింతల్ గణేష్ నగర్ లోని నాలా పనులను ఆమె పరిశీలించారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెన్నా చెరువును, సూరారం డివిజన్ పరిధిలోని లింగం చెరువును, గాజులరామారంలోని పరికిచెరువు ను పరిశీలించి గణేశుల నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గణేశుని సమయంలో భక్తులు పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. నిమజ్జనానికి ఇలాంటి ఆటంకాలు జరగకుండా క్రేన్లను అధిక సంఖ్యలో వినియోగించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల వద్ద కనిపించని స్వచ్ఛదనం పచ్చదనం



శంకర్పల్లి, ఆగస్టు 30(జనంసాక్షి):శంకర్పల్లి మండల ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం జాడే లేకుండా పోయింది.మండల పరిషత్ తహసిల్దారు కార్యాలయాల మధ్య పిచ్చి మొక్కలు లేవడం పరిశుభ్రత అనే జాడే లేకుండా పోయింది. రెండు కార్యాలయాల మధ్య పిచ్చి మొక్కలు లేవడంతో వీటిని ఏకార్యాలయం వారు తొలగిస్తారు అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించగా అధికారులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం మొక్కలు నాటుకోవాలి పర్యావరణాన్ని కాపాడాలి పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి అనేది ప్రకటనలకే పరిమితమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత కార్యాలయాల వద్ద పచ్చదనం పరిశుభ్రతను పకడ్బందీగా అమలు చేస్తే ఆయా గ్రామాల కిందిస్థాయి సిబ్బందికి మండల స్థాయి కార్యాలయాలు ఆదర్శంగా కనిపిస్తాయి. కార్యాలయ ఆవరణలో ఎక్కడపడితే అక్కడ చెట్లు నిలవడం గుంతలలో నీరు నిలవడం అపరిశుభ్రతను చెప్పకనే చెబుతుంది.ఇక కార్యాలయం ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడంతో కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే వారికి వాహనాలు పార్కింగ్ చేసేందుకు అవకాశం లేకుండా పోతోంది.

# ఎండిఎం రైస్‌ని పాఠశాల పాయింట్‌కు అందించాలి



కొడంగల్,ఆగస్టు30(జనంసాక్షి):కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన రైస్ ను స్కూల్ పాయింట్ కు అందించాలని ఉపాధ్యాయులు సంబంధిత ఇంచార్జ్ నోడల్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠశాల పాయింట్ కు మధ్యాహ్న భోజన రైస్ అందకపోవడంతో ఆర్థికంగా రవాణా పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కోరారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠశాలలు టేకుల గడ్డ తాండ, సాలిండాపూర్, గట్టిగాని తండా, మదనపల్లి తండా, వడిచర్ల, దరికింది తండా దీప్లా నాయక్ కాకర్ల గండి తాండ, సూర్య నాయక్ తండా బురాన్పూర్, బురాన్పూర్ తాండ ఊరేనికి తాండ ఎనిమిది తండా, జానకంపల్లి మహంతిపూర్.దుప్పర్ల కొత్తూరు పాఠశాలలకు మధ్యాహ్న భోజన రైస్ ను సకాలంలో.పాఠశాల పాయింట్ కు అందివ్వాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో యుటిఎఫ్ నాయకులు గౌరారం గోపాల్ తపన్ నాయకులు ముద్దాయి పేట వెంకటేష్ సేవియా నాయక్ జ్యోతి తదితరులు ఉన్నారు.

# అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్



శంకర్పల్లి, ఆగస్టు30(జనంసాక్షి):ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో వాహనాలు అడ్డదిడ్డంగా నిలపడంతో మిగతా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శంకర్పల్లి మండల పరిషత్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వివిధ పనుల నిమిత్తం అధికారులు ప్రజాప్రతినిధులు వాహనాలలో వస్తుంటారు. వాహనాలు ఓ పద్ధతి ప్రకారంగా వరుస క్రమంలో నిలబెట్టకపోవడంతో అత్యవసరంగా వెళ్లిపోవడానికి వాహనం తీయాలంటే ఇబ్బంది కలుగుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కొంతమంది ఇతర పనుల నిమిత్తం వచ్చేవారు ఏకంగా ఇక్కడే వాహనాలు పార్కింగ్ చేసి తమ పనుల నిమిత్తం వెళ్తుంటారు. తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించి గాని మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించి గాని వాహనాలను ఒక క్రమ పద్ధతిలో నిలిపే విధంగా చర్యలు తీసుకోకపోవడంతో వాహదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో పార్కింగ్ విషయంలో శ్రద్ధ వహించాలని వాహనదారులు కోరుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



దోమ, ఆగస్టు 30(జనంసాక్షి): దోమ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దోమ మండల వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు 3,500,560 రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పటిష్ట చర్యలు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 30(జనంసాక్షి):** నగరంలో దోమల బెడద తలనొప్పిగా మారిందని. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో దోమల నివారణకు పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే జోన్ పరిధి ప్రతి కాలనీలో విధిగా ఫాగింగ్(దోమల పొగ) కార్యక్రమాన్ని కొనసాగించాలని మలేరియా విభాగం అధికారులకు శుక్రవారం ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు జోన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి పరిధిలోని ప్రతి కాలనీలో నిరంతరం ఫాగింగ్, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగించాల్సిందిగా అధికారులకు సూచించినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే జోన్ వ్యాప్తంగా దోమల నివారణ చర్యలపై జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు. జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ, ఆర్‌సి పురం, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లలో ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో కాలనీలలో ప్రతి నిత్యం సాయంత్ర సమయాలలో విస్తృతంగా ఫాగింగ్ ప్రక్రియను కొనసాగించడం జరుగుతుందన్నారు. రహదారులు, ఆవాస నివాసాల నడుమ వర్షపు నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవటంతో పాటు ప్రజలకుసైతం అవగాహన కల్పిస్తున్నామన్నారు. టైర్లు, కొబ్బరి కుడకలు, నీటి డ్రమ్ములు, కొబ్బరి బోండాలు సహా ఇనుప డబ్బాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంటమాలజీ సిబ్బందితో క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. చెరువులు కుంటలలో గుర్రపు డెక్క తొలగింపుతోపాటు అవి పునరావృతం కాకుండా ప్రత్యేక స్ప్రే చేయిస్తున్నట్లు జోనల్ కమీషనర్ తెలిపారు. దోమల వ్యాప్తి అరికట్టడటంలో భాగంగా లార్వా దశలోనే నియంత్రణ చర్యలు చేపడుతున్నామని, చెరువు పరిసరాలలోని సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో చెరువులలో ఆయిల్ బాల్స్ ను వేయిస్తున్నామన్నారు. ఏరియా సహా బస్తీ దవాఖానలనుంచి రోజువారీగా అందే నివేదికల ఆధారంగా డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో ప్రభావిత నివాసం నుంచి సుమారు 150 ఇండ్ల వరకు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలు సైతం పరిసరాల పరిశుభ్రతను ప్రాధాన్యతగా పరిగణించాలని, ఈ అంశంపై జోన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు, విద్యార్థుల ద్వారా తిరిగి వారి నివాసాల వద్ద ప్రజలను చైతన్య పరుస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరాలతో పేదలకు ఆర్థిక సహాయం



మొయినాబాద్, 30(జనం సాక్షి):గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలకు ఆర్థిక సహకారం అందించిన వారమవుతామని చెతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్ల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామంలో చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాల విద్యార్థులు హెల్త్ సైన్, బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఉచిత ఫిజియో థెరపీ, రక్త పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు గ్రామంలో ఉచిత వైద్య శిభిరంపై ర్యాలీ నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల కంటే మెరుగైన సేవలు అందించేందుకు చైతన్య యూనివర్సిటీ హెల్త్ సైన్స్, బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు ఉచిత వైద్య సేవల వల్ల ఆర్తికాభివృద్ధి కలుగుతుందని తెలిపారు. ఉచిత వైద్య శిభిరానికి గ్రామంలో 90 మంది వివిధ పరీక్షలు నిర్వహించుకోని కావాల్సిన మందులు తీసుసుకోవడం జరిగిందని తెలిపారు. హిమాయత్నగర్ గ్రామంలో ఉచిత వైద్య శిభిరానికి మంచి స్పందన లభించిందని గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్, కళాశాల వైస్ చైర్మన్ సాత్వికరెడ్డి, హెచ్వోడీ డాక్టర్ వై. గాయత్రి, హెల్త్ అండ్ సైన్స్ డీన్ డాక్టర్ పవనకుమార్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, యూనివర్సిటీ కళాశాల బయో కెమిస్ట్రీ విభాగం డాక్టర్ రాజేశ్వరి, శ్రీలత, జాహ్నవి, రిషికా, హిమశృతి, జాహ్నవి, గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శివసాగర్ ప్రాజెక్టులోకి మురుగునీరు వదలొద్దు

**•తక్షణమే చర్యలు తీసుకోండి**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి):శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగునీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివ సాగర్ ప్రాజెక్ట్ అనుసంధాన కాలువను, మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటు దుకాణాల సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహమ్మద్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... ప్రజల నిత్య అవసరాలకు వికారాబాద్ మునిసిపాలిటీకి త్రాగు నీరు అందించే శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగు నీరు చేరి కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. భావితరాలకు ఎంతగానో ఉపయోగపడే ఇట్టి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. పూడూరు మండల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల నుండి వచ్చే మురుగు నీరు ప్రాజెక్టు లోకి రావడం వల్ల జరిగే ప్రమాదాన్ని గుర్తించిన కలెక్టర్ మురుగు నీటిని కాలువల ద్వారా మళ్లించేందుకు చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటును సందర్శించిన కలెక్టర్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.

## కాంగ్రెస్ హామీ నెరవేర్చాలంటూ మెమోరండం



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు30(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశామని తెలంగాణ ఫోరం జిల్లా అధ్యక్షులు కొంతం యాదగిరి రెడ్డి అన్నారు,కెసిఆర్ ప్రభుత్వము ఉద్యమకారుల పట్ల అణచివేత ధోరణి అవలంబించారని.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కుటుంబాలను,కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడితే కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను కనీసం పట్టించుకోలేదని, కనీసం ఉద్యమకారులకు విలువైన ఇవ్వకపోవడం వలన చాలా బాధపడ్డామని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో ఉద్యమ కారులకు కూడా హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము, పెన్షన్, ఆరోగ్య కార్డు, ఉచిత బస్సు వంటి వసతులు ఏర్పాటు కోసం కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో మెమోరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో బోస్ పల్లి వీరేష్ కుమార్, ,ఐలయ్య, అజయ్,రాజు,శంకర్,పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**రాజేంద్రనగర్,ఆగస్టు30(జనంసాక్షి):**ప్రభుత్వ స్థలాలు కబ్జా,అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని రాజేంద్రనగర్ జిహెచ ఎంసి ఉప కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆప్కో కాలనీ 156/1 సర్వేనెంబర్‌లో జిహెచ్ఎంసి కిచెందిన స్థల ంలో చట్టవిరుద్ధంగా అక్రమనిర్మాణాలు చేప డుతున్న వాటిని అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల కుంటలు రక్షించేందుకు" హైడ్రాతో " అలు పెరుగక పోరాటం చేస్తుందని, జిహెచ్ఎంసి పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపిఓ సి. శ్రీధర్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## నందివనపర్తిలో గనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



ఇబ్రహీంపట్నం,ఆగష్టు30(జనంసాక్షి): యాచారం మండల వరిధిలోని నందివనవర్తి గ్రామంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతలో జ్ఞాన సరస్వతి మాత వరలక్ష్మి మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు . జ్ఞాన సరస్వతి సేవాసమితి మాతృమండలి పర్యవేక్షణలో వరలక్ష్మి వ్రతాలు జరిగాయి. దాదాపు 90 మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలలు పెద్దెత్తున రావడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జ్ఞాన సరస్వతి సేవ సమితి సభ్యులు అన్ని ఎర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. కొత్త బట్టలు ధరించిన మహిళలు ఎంతో ఉత్సాహభుతంగా పాల్గోని అమ్మవారి సేవలో తరించారు. అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అలా పాటలతో సరస్వతి ఆలయం మారు మ్రోగింది. ఈకార్యక్రమంలో అలయకమిటి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ అతిథి అధ్యాపకుల బంధుప్రీతి

**•పారదర్శకంగా ఎంపిక లేని జాబితాను రద్దు చేయాలి**



**వికారాబాద్‌జిల్లాబ్యూరోఆగస్టు29(జనంసాక్షి):** ఈనెల 28న వికారాబాద్ లోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని అన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరోపించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని అన్నారు. తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో కూడా నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయన్నారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి వండి 3రోజులు వడ్డిస్తున్నారు

### హైవేపై బైఠాయించిన కస్తూర్బా గాంధీ విద్యార్థులు • ఇన్‌చార్జి ఉపాధ్యాయురాలి వేధింపులు తాళలేక నిరసన



**శంషాబాద్, ఆగష్టు 30 (జనంసాక్షి) :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాలమాకులో నాసిరకమైన భోజనాలు వండుతు వారంరోజుల పాటు వాటిని వడ్డిస్తున్నారు. నాసిరకమైన వంటలు వండి పెడుతున్నారని పై అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో విద్యార్థులపై కసి పెంచుకున్న ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు మాధవి విద్యార్థులను దుర్భాషలాడుతూ వేధిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు శుక్రవారం నేషనల్ హైవే 44 పై ధర్నా నిర్వహించారు. తమను ఉపాధ్యాయులు వేధిస్తున్నారంటూ రోడ్ ఎక్కారు. టీచర్లు సరైన సమయానికి రాక పోవడంతో వచ్చిన టీ కాఫీ తాగుతూ కాలక్షేపం చేస్తున్నారు. పాఠాలు చెప్పకపోగా ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. తెలుగు పాఠలు బోధించే ఉపాధ్యాయురాలు బూతులు తిడుతూ కులాల పేరుతో తమను ద్వేషిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. స్థానాల కోసం నీరు రాకపోవడంతో రెండు మూడు రోజులుగా స్థానాలు చేయంలేకపోయామన్నారు. ఉపాధ్యాయుల తమ క్లాస్కు రాగానే మీ నుంచి దుర్వాసన వస్తుందంటూ హేళన చేస్తున్నారు. పాఠశాలలో వారాల తరబడి శానిటేషన్ చేయకపోవడంతో అనేక అంటూ వ్యాధులతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ రోడ్డుపై బైఠాయించమన్నారు. రెండు సంవత్సరాలుగా మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారి ఇప్పటివరకు తమ ఈ స్కూల్ కి రాలేరన్నారు. ఎన్నిసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం. మధ్యాహ్నం భోజనం సరిగ్గా లేదని ప్రశ్నిస్తే ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలేదంటూ సమాధానం ఇస్తున్నారు. అంతగా మంచి వంటలు తినాలనిపిస్తే ఇంటి నుంచి తెప్పించుకోవాలిని బదిలిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు సరైన బోధన లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుంచి చదివిన చదువు వృధా అవుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును జిల్లా కలెక్టర్కు వినిపించాలంటు విద్యార్థులు పట్టుపట్టారు. ప్రతి పండుగకు తమతో డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు లేక కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుకుంటున్నాం. ఇంటి నుంచి తెచ్చుకోని తినే స్తోమత తమకు ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు చదువుకుంటాము. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధ్యతరగతి కుటుంబాల కోసం ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉందన్నారు. స్థానిక సీఐ నరేందర్ రెడ్డి విద్యార్థులకు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించుకుని పాఠశాలకు వెళ్లారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా



**ఎల్బీనగర్, ఆగష్టు 30 (జనంసాక్షి) :** చైతన్యపురి సాయినగర్ శ్రీ ఆంజనేయ సహిత శివాలయం ముఖద్వారం – ఆర్చ్ (మెయిన్ రోడ్ ఐసీఐసీఐ బ్యాంకు పక్కన) స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై, శివాలయం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ సిద్దేశ్వర్, కోశాధికారి అంజయ్య,రాంగోపాల్, వినోద్ యాదవ్, రుద్రారపు శంకర్, భాగ్యశ్రీ, రాంమోహన్ రవీందర్ రెడ్డి, వేణు చారీ, రమణ, శ్రీను, సాయిబాబా, మొదలగు వారు పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ ముఖద్వారం ఏర్పాటు చాలా బృహత్తు కార్యక్రమం అని , ఆలయ అభివృద్ధి ఇలాగే కొనసాగాలని , భక్తులకు అన్ని మంచి జరగాలని , కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముఖద్వార ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.

# కల్యాణలక్ష్మీ షాదీముభారక్ చెక్కుల పంపిణి



**జవహర్ నగర్ (జనంసాక్షి) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, రెవేన్యూ కార్యాలయం లో 207 మంది లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, అందజేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.

ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, జవహర్ నగర్, దమ్మైగూడలలో పెద్ద ఎత్తున కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో, ఒక లక్ష 116 రూపాయల చెక్కులను అందించడం జరిగిందని, రాబోయే రోజులలో పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి మండపంలోనే చెక్కులు అందించే విధంగా, అంతేకాకుండా తులం బంగారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు అందులో భాగంగానే జవహర్ నగర్ లో లబ్ధిదారులైన 207 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, తాసిల్దార్ సుచరిత, మున్సిపల్ సిబ్బంది, రెవేన్యూ సిబ్బంది జవహర్ నగర్ కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

### డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి) :** హిందూ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో వినాయక ఉత్సవాలు శాతియుతంగా జరుపుకోవాలని డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం హిందూ ఉత్సవ కేంద్ర సమితి కార్యవర్గం సభ్యులు డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి, పట్టణ సిఐ సంతోష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ వినాయ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగ్రతలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు క్రమ శిక్షణను అలవర్చుకోవాలి

### హరే కృష్ణ మిషన్ యూత్ ఎంపవర్మెంట్ హైదారాబాద్ హెడ్ బ్రజా బంధుదాస్




**మొయినాబాద్ (జనంసాక్షి) :** దేశ భవిష్యత్తును రూపొందించడంలో సాంకేతిక విద్య ఎంతో ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని హరే కృష్ణ మిషన్ యూత్ ఎంపవర్మెంట్ హైదారాబాద్ హెడ్ బ్రజా బంధుదాస్ పేర్కొన్నా మండల పరిధిలోని జేబీ ఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరే కృష్ణ మిషన్ యూత్ ఎంపవర్మెంట్ హైదారాబాద్ హెడ్ బ్రజా బంధుదాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో సాంకేతిక విద్య ప్రాముఖ్యతను నొక్కిచెబుతుందని తెలిపారు. ఉన్నత విద్య ఎంతో విలువైందని అందులో విద్యార్థులు నాలుగు సంవత్సరాల పాటు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇందు కోసం క్రమ శిక్షణ, పాటిస్తు నాణ్యమైన విద్యను అభ్యసిస్తు మీ భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పని చేస్తూ తమ పిల్లలను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఎదురు చూస్తారని అందుకు నిదర్శనంగా మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు వైపు పయనించాలని తెలిపారు. ఇండియా పర్ఫ్యూసా ఫ్రీడ్జ్ యూనిట్ హెడ్ అభిషేక్ లీడ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ప్రభుత్వంలో, ప్రైవేటులో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను మొదటి సంవత్సరం నుంచే గమనిస్తుండాలని తెలిపారు. వారికి సదుపాయాలను అవసరం మేరకు ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు సమయాన్ని సరైన విధంగా ఉపయోగించుకోని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. అనంతరం విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ జేబీ గ్రూప్ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో క్రమ శిక్షణ, స్నేహ సంబంధాలు పెంపొందిస్తు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు చెడు అలవాట్లు రాకుండా ఉండేలా ప్రతి రోజు కళాశాలలో పరిశీలించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను. అందించేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు తల్లిదండ్రులు కూడా వారిని, వారి నడవడికలను, విద్య పట్ల పరిశీలించి మంచి మార్గంలో నడిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణమాచారి, క్యాంపస్ థియేటర్ రాజశేఖర్రెడ్డి, డీన్ అడ్మిన్ డాక్టర్ సలావుద్దీన్, భాస్కర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. శ్రీ నివాసరావు, భాస్కర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుమన్ పట్నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిది పేదలకు వరం

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** పేద ప్రజల సంక్షేమానికి సీఎం ఫండ్ వరం లాంటిదని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల సంజీవ్ యాదవ్ అన్నారు.ఉద్దమర్రి గ్రామానికి చెందినబిక్షపతికి 60 వేలు. మహేష్ యాదవ్ 9 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల సంజీవ్ యాదవ్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**కీసర, ఆగష్టు 30 (జనంసాక్షి) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిదిలో 56 కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్ చెక్కులను శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం శాసన సభ్యులు చామకుర మల్లారెడ్డిలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్, కమిషనర్ ఎ.నాగమణి,కీసర తహసీల్దార్ అశోక్ కుమార్, కౌన్సిల్లర్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి కృషి : ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

- ప్రతి వార్డుకు ముప్పైలక్షలు నిధులు..
- మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్
- దమ్మాయిగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలు..
- కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**కీసర, ఆగష్టు 30 (జనంసాక్షి)**

మున్సిపల్ అభివృద్ధి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసన సభ్యులు మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు చామకుర మల్లారెడ్డిలుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ సాధన నిధులు నుండి ప్రతి వార్డుకు ముప్పైలక్షలు నిధులు ద్వారా పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను, పూర్తి చేయాలని, భవాని నగర్ ఓపెన్ నాల కు గ్రిల్స్ ఏర్పాటు చేయాలి, మున్సిపాలిటీ కి సంబంధించిన వాహనాలకు జీపీస్ ట్రాకర్ ఏర్పాటు, రానున్న వినాయక



చవితి, బతుకమ్మ ఉత్సవాలుకు తొమ్మిది లక్షల సాధారణ నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, వైస్ చైర్మన్ మదిరెడ్డి



నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూక్యా నాను నాయక్, నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, మంగళాపూరి వెంకటేష్, కొత్త సురేఖ భాస్కర్ గౌడ్, వరగంటి వెంకటేష్, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గోగుల సరిత వెంకటేష్, ముప్పశ్రీలత రామారావు, డాక్టర్ గురువెల్లి వెంకటరమణ, పండాల అనురాధ యాదగిరి గౌడ్, వసూపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహ రెడ్డి, మోర మౌనిక నరహరి రెడ్డి, రామరం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు విడియాల రజినీ వినాయ్ కుమార్, వహీదా బేగం ఖాజా మియా, మేనేజర్ వెంకటేశం,వాటర్ వర్క్స్ ఎఈ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లను ఈవీఎంలను గిడ్డంగికి తరలించండి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి) :** బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ఈవీఎంల గిడ్డంగికి తరలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం మార్కెట్ యార్డులో చేవెళ్ల పార్లమెంటరీకి సంబంధించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తెరిచారు. వికారాబాద్, తాండూర్, పరిగి శాసనసభ నియోజకవర్గాల బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లను జాగ్రత్తగా పట్టణ కేంద్రంలోని ఈవీఎంల జిల్లా గిడ్డంగికి తరలించి భద్రపరచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవోలు వాసు చంద్ర, శ్రీనివాసరావు, తహసిల్దార్ లు లక్ష్మీనారాయణ, తారా సింగ్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నయామత్ అలీ లు ఉన్నారు.

# నేడు మోమిన్‌పేట మండలంలోని ఏన్కతల శనీశ్వరుని ఆలయంలో శని త్రయోదశి ప్రత్యేక పూజలు

**మోమిన్‌పేట ఆగస్టు 30 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండల పరిధిలో గల శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శనీశ్వర స్వామికి శ్రావణమాసం చివరి శని త్రయోదశి కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి నరేందర్ తెలిపాడు శంకర్ భారత్ మహారాజ్ అక్రమ ప్రాంగణంలో సప్త మందిరాలు సప్త వృక్షాలు నవగ్రహాలు తదితర దేవాలయాలు ఉన్నాయి భక్తులందరూ అన్ని దేవాలయాలు దర్శించుకుని శనీశ్వరునికి ప్రీతి అయినా నల్ల నువ్వుల నూనె నల్లని గుడ్డ తో తైలాభిషేకం చేయిస్తే మనిషికి పట్టిన శని తొలగుతుందని భక్తుల నమ్మకం ఈ నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం త్రాగునీటి వసతి వైద్య ఆరోగ్య శిబిరం పార్కింగ్ సౌకర్యం తదితర వాసతులు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ ఏవో నరేందర్ తెలిపారు

# వినాయక నిమజ్జనానికి అధికారులు సమన్వయంతో సజావుగా ఏర్పాట్లు చేయండి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, ఆగష్టు 30 (జనంసాక్షి)**

వినాయక నిమజ్జనానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పై నిర్వహించిన సమన్వ సమావేశంలో అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, రాచకొండ డిసిపి కరుణాకర్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టరు గౌతం పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 17 చెరువులు ఉన్నాయని, వాటిలో వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లును పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**రూట్ మ్యాప్ సైతం.. :** వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవటంతో పాటు, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకొని అందుకు అవసరమైన రూట్లలో రోడ్డు మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాల్సిందిగా ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.

**కట్టుదిట్టమైన భద్రత.. :** వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఏర్పాట్లు చూడాలని పోలిస్ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు.



**చెరువుల వద్ద వైద్య శిబిరాలు..**

వినాయక నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఇద్దరు మెడికల్ అఫీసర్లు, కింది స్థాయి సిబ్బందితో మెడికల్ బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు షిఫ్టుల వారిగా విధులు నిర్వహించేలా, అదే విధంగా అంబులెన్సును అందుబాటులో ఉండేలా, అత్యవసర సమయాలలో బయటకు వెళ్లే దారి క్లియర్ గా ఉండేలా చూడాలని కలెక్టరు మెడికల్ అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎమర్జెన్సి సందర్భంలో దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.

**గజ ఈతగాళ్ళను, అందుబాటులో..**

నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను, అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలి

**నిరంతరాయ విద్యుత్ సరఫరా..**

నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్తు శాఖ అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన



ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్లు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచడంతో పాటు, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎలక్ట్రిక్ డిపార్ట్ మెంట్ వారు అవసరమైన మేరకు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తూ, ప్రతి చెరువు దగ్గర లైన్ మెన్ ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

**ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు**

ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ట్రాఫిక్ అధికారులకు కలెక్టరు తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి వారు చెరువుల వద్ద పొల్యూషన్ లెవెల్స్ చెక్ చేస్తూ ఉండాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలు కొని నిమజ్జనం పూర్తయే వరకు అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మండపాలలో అనుకొకుండా అగ్నిప్రమాదం జరిగితే ఏవిధమైన నివారణ చర్యలు తీసుకోవాలనే అంశం పై అవగాహాన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు.

**నోడల్ ఆఫీసర్..**

ప్రతి నిమజ్జన చెరువులకు ఒక నోడల్ ఆఫీసర్ తో పాటు, సంబంధిత శాఖల సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం తోపాటు, అదనంగా కొన్ని క్రేన్లను సన్నద్ధం చేయాలన్నారు.

**మోబైలు టాయిలెట్ల ఏర్పాట్లు..**

శామీర్ పేట చెరువు దగ్గర అవసరమైన మోబైలు టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పోలీసు, ట్రాఫిక్, మత్స్య, వైద్య, అగ్నిమాపక, అర్ అండ్ బి, పొల్యూషన్, విద్యుత్తు, జలమండలి శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎన్‌జిఆర్ఐ,ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి భాగస్వాములయ్యారు. ఆలయ సిబ్బంది డిప్యూటీ మేయర్‌కు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కార్పొరేటర్ బనాల గీతాముదిరాజ్, బిఆర్ఎస్ నాయకుడు బనాల ప్రవీణ్ ప్రవీణ్ ముదిరాజ్, అభయాంజనేయ స్వామి దేవాలయం ఎండోమెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, వేణుగోపాల్ రెడ్డి, నాగయ్య అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నివాళి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్ స్థానిక సీనియర్ నాయకుడు అలకుంట నరసింహులు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, లింగయ్య, శివ తదితరులు నివాళులర్పించారు.

## విద్యార్థినికి నివాళి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హబ్సిగూడలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన పాఠశాల విద్యార్థిని భౌతికకాయాన్ని హనుమాన్ నగర్‌లోని వారి నివాసంలో పూలమాల వేసి నివాళులు అర్పించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. అలాగే స్థానిక కాలనీవాసులు కృష్ణ గౌడ్, అర్జున్ తదితరులు నివాళులర్పించారు.

### కార్పొరేటర్ మా చుట్టం

# అక్రమ నిర్మాణాలే కడతాం

- అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ కార్పొరేటర్
- అది మనోళ్లదే అంటూ అధికారులకు పరోక్ష బెదిరింపులు
- ఫిర్యాదులు వస్తే కూల్చుతారా అక్రమ నిర్మాణాలే కడతారు..
- చీడ పురుగుల్లా తయారయ్యి వ్యవస్థను ఖరాబ్ చేస్తున్నారు




**కూకట్ పల్లి ఆగస్టు 29(జనంసాక్షి) :** గుడిసె కాలిన గుణం మారలేదు అన్నట్టు ఉంది బి ఆర్ ఎస్ నాయకుల పని తీరు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలను హరిగోసలు పెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారని శాసనసభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడగొట్టి బుద్ధి చెప్పిన వీళ్ళ తీరు మారటం లేదు. ఆ పార్టీ నుండి గెలిచిన కొంతమంది కార్పొరేటర్లు మాత్రం పార్టీ పేరు చెడిపోతే మాకేటీ మేము మా చుట్టాలు అక్రమ నిర్మాణాలు కట్టుకుంటాం ప్రభుత్వ ఖజానా ను కొల్లగొడతాము అంటు అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తూ అక్రమ ధనార్జన చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు బాలాజీ నగర్, కె పి హెచ్ బి కాలనీలలో అపార్టుమెంట్ల ప్లాట్ లకు మాములు క్రేజ్ ఉండదు ఇక్కడ ఎంతైనా వెచ్చించి ఒక సొంత ఇంటి కొనుక్కోవాలని సామాన్యుని ఆశ దానిని పసిగట్టిన అక్రమ నిర్మాణ దారులు ఒక కార్పొరేటర్ పేరుని అడ్డం పెటుకొని అక్కడ వారి చుట్టాలు అని చెప్పుకుంటూ అధికారులను బెదిరిస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు విక్రయించి అక్రమ ధనార్జన చేసుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. అనుమతి ఒకలా తీసుకొని అదనపు అంతస్తులు నిర్మించి రూల్స్ బ్రేక్ చేసి విక్రయిస్తు ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతున్నారు. దానికి ఉదాహరణ ప్లాట్ 57లో





స్టిల్ట్ ప్లస్ నాలుగు అంతస్తులకు టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇస్తే ఫైల్ నంబర్ 004156/GHMC/2068/KPL2/2023-BP గల నిర్మాణం మాత్రం సెల్లార్‌తో పాటు అదనంగా రెండు అధిక అంతస్తులు వేసి అక్రమ ధనార్చనకు తెర తీశారు. ఆరవ పేస్‌లో నెక్సస్ మాల్ ఎదురుగా ప్లాట్ నంబర్ 10, 9వ పేజ్‌లో గల ఎంఐజి 87లు ఇంకా చాలానే ఉన్నాయి ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వానికి జవాబు దారిగా నిలబడే ప్రజా ప్రతినిధే నిభందనలను తుంగలో తొక్కేఇలాంటి వారికి వత్తాసు పలకడం సిగ్గుచేటు. అధికారులు ప్రజా ప్రతినిధుల బెదిరింపులకు భయపడి చర్యలు తీసుకోకపోవడం ఇంకా దౌర్భాగ్య స్థితి కి నిదర్శనం ఇకనైనా మారి అధికారులు అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోక పోతే ఉన్న కాస్త నమ్మకం కూడా పోయి సిస్టం పై అసహనం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## సమగ్ర మోటార్ పాలసీలలో పీబీ పార్ట్‌నర్స్ 73-శాతం వాటాతో గణనీయమైన వృద్ధి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్ల ఆధ్వర్యంలోని బ్రాండ్ పీబీ పార్ట్‌నర్స్, తన విలక్షణమైన పాయింట్స్ ఆఫ్ సేల్ పర్సన్ (PoSP) మోడల్‌తో బీమా పరిశ్రమలో కొత్త కొలమానాలను, మైలురాళ్లను నెలకొల్పుతోంది. కంపెనీ ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్‌లలో తాజా మోటారు బీమా కొనుగోలు పోకడలను, ఈ విభాగంలో సాధించిన అద్భుతమైన వృద్ధిని ప్రత్యేకంగా వివరించింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్, సేల్స్ హెడ్, మోటార్ బిజినెస్ అమిత్ భడోరియాతో పాటు పీబీ పార్ట్‌నర్స్ నుంచి ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో సమగ్ర, మాడ్యులర్ మోటార్ బీమా ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఇది వచ్చిన రాబడి మొత్తంలో 75% వాటాతో అతిపెద్ద ఆదాయ కంట్రిబ్యూటర్‌గా ఉంది. పీబీ పార్ట్‌నర్స్ మోటారు బీమా విభాగంలో, వాణిజ్య



వాహనాలు అత్యధికంగా 48%, అనంతరం ప్రైవేట్ వాహనాలు 35% విక్రయం అవుతున్నాయి. తెలంగాణ, ఒక కీలకమైన మార్కెట్‌గా, ఆకట్టుకునే 5,500ం ఏజెంట్ భాగస్వాములను కలిగి ఉంది. దక్షిణ భారతదేశం వ్యాప్తంగా బీమాను స్వీకరించడంలో ఈ ప్రాంతం కీలక పాత్రను ఇది తెలియజేస్తోంది. "హైదరాబాద్ ప్రజలలో పెరిగిన అవగాహన పే యాజ్ యు డ్రైవ్ వంటి మాడ్యులర్ బీమా ప్లాన్‌ల కొనుగోలులో గణనీయమైన పుంజుకోవడానికి దారితీసింది. దక్షిణాదిలో, ముఖ్యంగా తెలంగాణ, హైదరాబాద్‌లో మా ఉనికిని విస్తరించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. పీబీ పార్ట్‌నర్స్ ప్రతిచోటా అందుబాటులో ఉండేలా చూసుకోవడం ద్వారా అత్యంత మారుమూల గ్రామాలకు కూడా చేరుకోవడమే మా లక్ష్యం. అలాగే, 2027-28 నాటికి, వైజాగ్, తిరుపతి, కోయంబత్తూర్ మరియు ఇతర నగరాలతో సహా దక్షిణ భారతదేశంలో దాదాపు 17-18 కార్యాలయాలను ఏర్పాటు చేయాలని మేము ప్రణాళికను రూపొందించుకున్నాము. ఆంధ్ర మరియు తెలంగాణ ఏజెంట్ భాగస్వాముల కోసం మా కొత్త కాల్ సెంటర్‌తో, రాబోయే సంవత్సరంలో విక్రయించే మోటారు బీమా పాలసీలలో ఘనమైన వృద్ధిని మేము అంచనా వేస్తున్నాము. దక్షిణాదిలోని మా ఏజెంట్ భాగస్వాములకు మద్దతు ఇచ్చేందుకు, ఈ రాష్ట్రాల్లో మా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మేము అంకితభావంతో ఉన్నాము. అక్టోబర్ నెలాఖరులోగా మా హైదరాబాద్ కార్యాలయాన్ని ప్రారంభిస్తాము" అని పీబీ పార్ట్‌నర్స్ మోటార్ ఇన్సూరెన్స్ అసోసియేట్ డైరెక్టర్ మరియు సేల్స్ హెడ్ అమిత్ భడోరియా వివరించారు.